www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 29 మార్చి 2025

కెజిబివిల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె: రాష్టంలోని 352 కెజిబివిలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 6,11 తరగతులలో ప్రవేశాలకు 7,8,9,10,12 తరగతులలో మిగిలిన ఉన్న సీట్ల కోసం బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నారని మండల విద్యాశాఖధికారి రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న మొదలైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 11 వరకు ఉంటుందని, ఆయా తరగతుల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల పేర్కొన్నారు. కెజిబివిలలో చక్కటి చదువుతో పాటు హాస్టల్ వసతి కూడా ఉంటుందన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, బడి మానేసిన పిల్లలు, షెడ్యూల్ కులాలు, షెడ్యులు తెగలు, వెనకబడిన తరగతుల వారు, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. బాలికా విద్యకు, భద్రతకు, భవితకు కెజిబివిలు నిలయాలు అని ఆమె తెలిపారు. APKGBV. APCFSA. IN వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లను తక్షణమే ఆపండి

విద్యుత్ భవన్ ఎదుట సిపిఎం ధర్నా
అధికారికి వినతిపత్రం సమర్పణ

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కడప నగరంలోని మహావీర్ సర్కిల్ వద్ద ఉన్న విద్యుత్ భవన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండు సార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని పేర్కొన్నారు. సెకి ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉందని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం విద్యుత్ భవన్‌లో ఉన్న టెక్నికల్ డిఇకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, అన్వేష్, దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, జమీల, కుమారస్వామిరెడ్డి, వెంకటేశ్వర్లు, శివకుమార్, రామకృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి, శంషాద్, విజయ్, నరసింహ, ఇమ్రాన్, అన్వర్, రాజేశ్వరి, వెంకట సుబ్బయ్య, గోవిందు, సాంబశివరెడ్డి, రాజమణి, సరిత, స్టీఫెన్, దగ్గుబాటి శ్రీను, జార్జి, ఉదయ్ పాల్గొన్నారు.

విద్యుత్ భవన ఎదుట నిరసనలో సిపిఎం నాయకులు

భారీగా మోహరించిన పోలీసులు

గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక మళ్లీ వాయిదా
- నిర్వహణ సమయంలో ఎన్నికల అధికారికి గుండెపోటు
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రూరల్ పరిధిలోని గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. మూడు అంచెల భద్రతతో భారీ బందోబస్తు నడుమ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ఎన్నికను అదనపు ఎస్‌పి ప్రకాష్ బాబు, డిఎస్‌పి పూతి భావన, ఆర్‌డిఒ సాయి శ్రీ 238 మంది పోలీసు బలగాలతో పరిశీలించారు. 10 గంటలకు టిడిపి, వైసిపి వార్డు సభ్యులందరూ కార్యాలయంలోనికి చేరుకొని ఓటు హక్కు వినియోగించుకోవడానికి సిద్ధపడ్డారు. ఎన్నికల సజావుగా జరుగుతాయన్న తరుణంలో ఎన్నికల అధికారి రామాంజనేయరెడ్డికి గుండెపోటు రావడంతో అంబులెన్స్‌లో ఆయనను హాస్పిటల్‌కు తరలించారు. దీంతో గోపవరం పంచాయతీ ఉప ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక నిర్వహించడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు, రిటర్నింగ్ అధికారి ఆరోగ్యం కుదుట పడిన తరువాత ఎన్నిక తేదీని ప్రకటించనున్నామని గోపవరం పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ తెలిపారు. అనంతరం వార్డు సభ్యులను పోలీసు బలగాలతో వారి ఇంటికి చేర్చారు. ఇదీలా ఉండగా గురువారం కోరం సంఖ్యాబలం తక్కువవడంతో రిటర్నింగ్ అధికారి ఎన్నిక శుక్రవారానికి వాయిదా వేశారు.

డ్రామాలతోనే వాయిదా

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు : ప్రతిపక్ష పార్టీకి గెలుపు అడుగు దూరంలో కనిపిస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని డ్రామాలతో గోపవరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా వేయించారని మాజీ ఎమ్మెల్యే రాజమల్లు ప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం తన ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు, కలెక్టర్‌ను అడ్డుపెట్టుకొని ఎన్నిక వాయిదా వేయించడం సిగ్గుచేటు అన్నారు. ఈ ఎన్నికలో స్పష్టమైన బలం వైసిపి వైపు ఉన్నప్పటికీ వరదరాజు రెడ్డి డ్రామాలాడి పోలీసులు అడ్డుపెట్టుకొని వాయిదా వేయించారన్నారు. టిడిపి కార్యకర్తలు తమపై దౌర్జన్యం చేస్తున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వాపోయారు. పోలీసులు నిజాయితీగా వ్యవహరించినప్పటికీ కలెక్టర్ సహకారంతో ఉపసర్పంచ్ ఎన్నికను వాయిదా వేయించారని ఆరోపించారు. ఈ సంఘటనలతో ప్రజాస్వామ్యం ఓడిపోయిందని, వైసిపి కార్యకర్తల నిబద్ధత గెలిచిందన్నారు. ఎన్నికల్ బూత్‌లో మినిట్స్ పుస్తకాన్ని చించి వేయడం ,తమలో తాము గలాటా సృష్టించుకోవడం, ఎన్నికల అధికారికి గుండెపోటు రావడం, అప్పుడే ఆర్‌డిఒ అక్కడికి వచ్చి కలెక్టర్‌కు ఫోన్ చేయడం, అధికారికి ఆరోగ్యం బాగా లేనప్పుడు తప్పనిసరి పరిస్థితులలో ఎన్నిక వాయిదా వేయించడం, ఇదంతా వరదరాజులరెడ్డి ఆడించిన డ్రామా అని రాచమల్లు అన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్‌ఎంకు స్పందన

ప్రజాశక్తి - కడప అర్బన్ : డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభిస్తూ ఉందని ఆర్‌ఎం గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమానికి ఆరు ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు సంబంధిత డిపోల డీఎంలకు పంపించామని పేర్కొన్నారు.

ఇఫ్తార్ సమైక్యతకు చిహ్నం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కడప సిటీ

పవిత్ర రంజాన్ మాసంలోని ఉపవాసులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఫలప్రదాదాయకమని కడప ఎమ్మెల్యే ఆర్. మాదవి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగర పరిధిలోని ఫాతిమా మెడికల్ కళాశాల నిర్వాహకులు జవాద్ అధ్యక్షతన పురుషులకు, మహిళలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పర్వదినం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. అనంతరం డిప్యూటీ మాజీ సిఎం, టిడిపి మైనార్టీ నాయకులు అమీర్ బాషా, గౌస్ లాజం మాట్లాడుతూ రంజాన్ మాసం విశ్వాసులకు ఎంతో పవిత్రమైన మాసమని తెలిపారు. ఇటువంటి సంప్రదాయానికి కడప నగరం పుట్టినిల్లుగా మారిందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఆఫ్జల్‌ఖాన్, నగర ప్రముఖులు నజీర్ అహ్మద్, ఇతర రాజకీయ నాయకులు, వందలాది మంది స్త్రీ, పురుష ఉపవాస దీక్ష దారులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ముస్లింలు

సైన్స్ పరీక్షకు 27,595 మంది హాజరు

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శుక్రవారం సైన్స్ పరీక్ష నిర్వహించారు. 27,723 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 27,595 మంది హాజరయ్యారు. 128 మంది గైరహాజరయ్యారు. ప్రయివేట్ విద్యార్థులు 191 విద్యార్థులకు గాను 179 మంది హాజరయ్యారు. 20 మంది గైర్హాజరయ్యారు. 13 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 72 సెంటర్లను, నోడల్ ఆఫీసర్ మధుసూదనరావు ఏడు సెంటర్లను, డిఇఒ 3 సెంటర్లను తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీశీల కొనసాగుతూ ఉన్నాయని డిఇఒ షంషుద్దీన్ తెలిపారు.

సోషల్ పరీక్ష వాయిదా..

ఈనెల 31న నిర్వహించాల్సిన పదవ తరగతి సోషల్ పరీక్ష ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటిన నిర్వహించనున్నట్లు డిఇఒ షంషుద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 31న రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు. దీంతో పరీక్ష ఒక్కరోజు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు గమనించాలని తెలిపారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న విసి

వైవీయూలో శాఖల ప్రగతిపై సమీక్ష

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శుక్రవారం శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. జాతీయ విద్యా విధానం -2020 ని ప్రకారం విద్యార్థుల సంపూర్ణ ప్రగతికి విశ్వవిద్యాలయంలోని శాఖల ఆలోచనలు, భవిష్యత్తు ప్రణాళికలు స్టడీ చేసేందుకు ఆయన రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, బయోటెక్నాలజీ, గణితం శాఖలను సందర్శించారు. ఆయా శాఖల విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి వారి విభాగాల అభివృద్ధి గురించి వివరించారు. వారి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక, లక్ష్యాలను, శాస్త్రీయ నిర్దేశాలను, పరిశోధన ప్రచారం కోసం విజన్ డాక్యుమెంట్, ప్రణాళికను రూపొందించడం గురించి వివరించారు. విసి సూచనచేస్తూ మౌలిక సదుపాయాల కల్పనలో పూర్వ విద్యార్థుల సహాయం తీసుకోవాలన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నైపుణ్య కేంద్రాలు, విద్యా ప్రయోగశాలలు, పరిశోధన ల్యాబ్‌ల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను సృష్టించేందుకు పరిశ్రమలు సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను పొంది బోధనా అభ్యాస వనరులను బలోపేతం చేయాలన్నారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించేందుకు అధ్యాపకులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. వినూత్న పరిశోధన సంస్కృతిని ప్రోత్సహించాలని, విద్యాలయం నుంచి బయటికి విద్యార్థులు స్థానిక, గ్లోబల్ సమస్యలను పరిష్కరించేలా మనం తయారు చేయాలన్నారు. శాఖల వారీగా మరిన్ని సూచనలు చేశారు. విసి వెంట ప్రిన్సిపల్ ఎస్.రఘునాథ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ ఉన్నారు.

సెలవు రోజుల్లో పన్నులు చెల్లించవచ్చు

ప్రజాశక్తి -కడప అర్బన్

శనివారం, ఆదివారం, సోమవారం సెలవు దినం ఉన్నప్పటికీ, ఇంటి పన్ను, కులాయి పన్ను చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మనోజ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ ప్రజలకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, నగరంలోని అన్ని వార్డు సచివాలయాల్లో ఉదయం 8:00 నుంచి సాయంత్రం 7:00 వరకు ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించవచ్చని తెలిపారు.

రేషన్ దొంగల భరతం పట్టండి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం సాగిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని డిజిపి కార్యాలయంలో డిజిపి హరీష్ కుమార్‌ను కలిసి జిల్లాలో రేషన్ బియ్యం అక్రమార్కుల వివరాల పేర్లతో కూడిన జాబితాను అందజేశారు. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు అనేక సంవత్సరాల నుంచి అక్రమరవాణాకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. రేషన్ బియ్యం అక్రమరవాణానే వ్యాపారంగా మార్చుకున్నారని, వీరిపై జిల్లాలో అనేక స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోదై ఉన్నాయని డిజిపి కి వివరించారు. ఎన్ని కేసులు నమోదు చేసినా వారు మాత్రం బియ్యం అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తు లో రేషన్ బియ్యం అక్రమరవాణాకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై డిజిపి స్పందిస్తూ తక్షణమే విచారణ చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

ఎంఎంసిలకు చైర్మన్ల నియామకం

ఉభయ జిల్లాల్లో నలుగురికి అవకాశం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలోని కూటమి సర్కారు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 47 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించింది. వైఎస్ఆర్ జిల్లాకు ఒకటి, అన్నమయ్య జిల్లాకు మూడు పదవులను కేటాయించింది. వైఎస్ఆర్ జిల్లాలోని మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మైదుకూరుకు చెందిన అందె పాపయ్య గారి వెంకటరవీంద్ర నియమించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ పరిధిలో ముగ్గురు టిడిపి కేడర్‌కు పదవులు దక్కాయి. కలికిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాలతి, పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పి.రామమూర్తి, వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కె.చంద్రమౌళిని నియమించారు.

మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రవీంద్ర

ప్రజాశక్తి - చాపాడు : మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా టిడిపి నాయకులు అందె పాపయ్య గారి రవీంద్రను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా నామినేటడ్ పదవులను కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తోంది. అందులో భాగంగా మార్కెట్‌యార్డ్ చైర్మన్‌లను భర్తీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, టిడిపి యువ నాయకుడికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కింది. దీంతో టిడిపి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తనపై నమ్మకం ఉంచి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి : డివైఎఫ్ఐ

అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతున్న వీరణాల శివకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని, వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కడపలో కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022, నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హజరయ్యారని పేర్కొన్నారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని, రెండేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ఫీజికల్ ఈవెంట్స్ నిర్వహించారని తెలిపారు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఒరిగింది ఏమీ లేదని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీస్‌శాఖలో 20 వేలు దాక పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరి వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూం అద్దెలు కట్టలేక, పుస్తకాలు కొనలేక ఇంటిని కుటుంబాన్ని వదిలేసి చదువుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాగానే గొంతు మూగబోయిందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు. కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు వంశీ, అభ్యర్థులు పాల్గొన్నారు.

1న ఒంటిమిట్టలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్ట ఏకశిలానగరంలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఏప్రిల్ 5 నుంచి 15వ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించి, ఉదయం 08 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈ నేపథ్యంలో గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 11.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు. శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయాన్ని ఎపి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి 2015 సెప్టెంబర్ 9న టిటిడిలోకి విలీనం చేసుకుంది. ఈ ఏడాది శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో అంకురార్పణ నుంచి శ్రీ పుష్పయాగం వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు టిటిడి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - కడప అర్బన్

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎస్‌పి ఇ.జి. అశోక్ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి ఎస్‌పికి స్వయంగా విన్నవించుకున్నారు. సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. ఫిర్యాదుల పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

జిల్లా ఫ్యాప్టో చైర్మన్‌గా ఇలియాస్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య (ఫ్యాప్టో) జిల్లా చైర్మన్‌గా ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.డి ఇలియాస్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నగరంలోని వీణా విజయరామరాజు ఎస్‌టియు భవన్‌లో 'ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో)' కడప జిల్లా నూతన కార్యవర్గ సమావేశం మాదన విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథ రెడ్డి హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫ్యాప్టో చైర్మన్‌గా ఎస్.ఎం.డి.ఇలియాస్ బాషా (ఎస్‌టియు), సెక్రటరీ జనరల్‌గా ఆర్.అబ్దుల్లా (ఎపిటిఎఫ్. 1938), ఆర్థిక కార్యదర్శిగా వి.వి శ్రీనివాసులు రెడ్డి (ఎపిటిఎఫ్ 257), కో - చైర్మన్‌లుగా జి.వి సుబ్బారెడ్డి (హెచ్‌ఎంఎ), జె.రామచంద్ర బాబు (బిటిఎ),ఎం.జుబైర్ అహ్మద్ (రూటా)లు, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా , ఎం.వి జయకుమార్ (యుటిఎఫ్), వి.శ్యామలా దేవి (ఆప్టా)లు ఎన్నుకున్నారు. రాష్ట్ర పరిశోధకులుగా విచ్చేసిన మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన కార్యవర్గం రానున్న రెండేళ్లు పాటు కొనసాగుతుందన్నారు. నూతన చైర్మన్‌గా ఎన్నికైన ఇలియాస్ బాషా మాట్లాడుతూ అన్ని సంఘాల సహకారంతో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి, పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అవసరమైతే ఉపాధ్యాయుల హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలకు వెనకాడమని తెలిపారు.

దాల్మియా దరఖాస్తును తిరస్కరించండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ : దాల్మియా పరిశ్రమ వల్ల నష్టపోతున్న ప్రజల పట్ల ప్రభుత్వ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే దాల్మియా యాజమాన్యం ఇచ్చిన దరఖాస్తును తిరస్కరించాలని వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 ఏళ్ల నుంచి పోరాటం చేస్తే పట్టించుకోకుండా తప్పుడు రిపోర్టులు ఉన్నత అధికారులకు పంపించి ఎలాంటి సమస్య లేదనడం సరైంది కాదన్నారు. జిల్లా కలెక్టర్ దాల్మియా వారి తరపున మాట్లాడుతున్నారు తప్ప ప్రజల తరపున మాట్లాడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తీర్చిన వెంటనే అప్లికేషన్ గురించి ఆలోచింపజేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో దుగ్గనపల్లి, నవాబుపేట గ్రామంలోని ప్రజల అభిప్రాయాలు పూర్తిగా తెలుసుకోకుండా వెళ్లడం సరైంది కాదన్నారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి, శివ భాస్కర్ రెడ్డి, దుగ్గనపల్లి, నవాబుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

గర్భిణుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి : డిసిసి

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న విజయజ్యోతి

గర్భిణుల సంక్షేమ పథకానికి తగిన నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు ఎన్.డి.విజయజ్యోతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాటాడారు. గర్భిణులకు అందించాల్సిన ఆర్థిక సాయాన్ని జాతీయ ఆహార భద్రతా చట్టం కింద పూర్తిగా అమలు చేయడంలో విఫలమవుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సాయం గర్భిణులకు సరిగ్గా అందడం లేదని, ఇది వారి సంక్షేమానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం 2013 సెప్టెంబర్‌లో జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అమలు చేసిందని తెలిపారు.ు. ఈ చట్టం ఆధారంగా ప్రస్తుత కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన ప్రారంభమైంది. ఈ చట్టం ప్రకారం, సంస్థాగత రంగంలో పనిచేసే గర్భిణులకు, ఒక బాలికకు రూ.6,000 మాతృత్వ భత్యంగా అందించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం మొదటి బిడ్డకు రూ.5,000 మాత్రమే అందజేస్తోందని వాపోయారు. తక్షణమే గర్భిణులు, శిశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన నిధులు కేటాయించి, పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పాస్టర్ మృతిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - కడప : పాస్టర్ ప్రవీణ్ మృతి రోడ్డు ప్రమాదమా.... హత్యనా? విచారణ చేపట్టి అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎపిపిఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాత రిమ్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి ప్రాంతం హైవే రోడ్డు ప్రమాదంలో చనిపోయారని ఆ ప్రాంతపు పోలీసు వారు చెబుతున్నారన్నారని, ఇది రోడ్డు ప్రమాదం కాదు, హత్య జరిగిందని అక్కడి వారు మరోలా చెప్పారని చెప్పారు. పోలీసు వారు అన్ని కోణాల నుంచి పూర్తి స్థాయిలో విచారించి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు పాస్టర్ ప్రవీణ్ కడప జిల్లా వాసి అని, ఆయన మరణం బాధ కలిగించిందని పేర్కొన్నారు. సమావేశంలో పాస్టర్లు విజయ శేఖర్, రాజన్న, సత్యమయ్య, అలెక్స్ సురేష్, సందీప్ రాజ్, ఆనందరావు పాల్గొన్నారు.

లఘు చిత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి -కడప అర్బన్: ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సాధించాలంటే భగవద్గీతను పఠించడమే ఏకైక మార్గమని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. నేహా మ్యూజిక్ వారి ఆధ్వర్యంలో కె. బాబు స్వామి నిర్మించిన 'గీత పట్టు - రాత మార్చు' అనే లఘు చిత్రాన్ని శుక్రవారం శ్రీరామకృష్ణ వానప్రస్థాశ్రమంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లికార్జున రెడ్డి భగవద్గీత ప్రాశస్త్యాన్ని కొనియాడుతూ ఈ చిత్రాన్ని నిర్మించారని అందులో తాను ఒక పాత్ర పోషించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. కార్యక్రమంలో సుబ్బిరెడ్డి, నాగరాజు, సిద్దేశ్వర్, కొండారెడ్డి, పూజారి గంగిరెడ్డి, కృష్ణమూర్తి, భారవి, తులసి రెడ్డి, చిట్టెమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర విభజనతో తెలుగు ప్రజలకు నష్టం

ప్రజాశక్తి కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ విభజనతో తెలుగు ప్రజలకు తీవ్ర నష్టం ఏర్పడిందని చరిత్ర అధ్యాపకులు బాలకొండ గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో భారతదేశ చరిత్రను మార్చిన సంఘటనలపై జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సులో వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు బాలకొండ గంగాధర్, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ ఎల్ నాగ లక్ష్మి దేవి సంయుక్తంగా జాతీయ సదస్సులో 2014 తెలుగు ప్రజల చరిత్రలో ముఖ్య సంఘటనపై ప్రసంగించారు. కార్యక్రమానికి యూనివర్సిటీ డైరెక్టర్ ఆచార్య మురళీమోహన్ అధ్యక్షత వహించగా వీరు 2014 సంవత్సరం ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు, ఏ విధంగా దిక్సూచిగా మారిందో చెప్పారు. గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రీకృత అభివృద్ధి, హైదరాబాదు ప్రాంతమే విపరీతంగా అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలతో పోటీ పడి ఆదాయాన్ని సంపాదించి పెట్టిందన్నారు. కనుక తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరారని చెప్పారు. ఈ విషయాన్ని నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బాగా గమనించి రాష్ట్రమంతా సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరో ఏ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రం కొరకు డిమాండ్ చేసే అభిప్రాయానికి రా నివ్వకూడదని తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన మేధావులు అనేక విషయాలపై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ చరసాల యోగాంజనేయులు దీనిపై స్పందిస్తూ గంగాధర్ లాంటి లెక్చరర్లు ఏ కళాశాల కైనా ఒక ఆస్తిగా ఉంటారని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు బాగా ఆదర్శంగా ఉంటాయని కొనియాడారు.

శిక్షణ ఇస్తున్న డిఆర్‌డిఎ అధికారులు

జీవనోపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి ఒక్కరికి జీవనోపాధిని కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, రుణాలు విరివిగా మంజూరు చేసి అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని డిఆర్‌డిఎ పీడీ ఆనంద నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో క్రెడిట్ లైవ్ లీ హుడ్ యాక్షన్ ప్లాన్ ఎన్యూ మరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జీవనోపాదులను పెంపొందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో అధికారులు ధనంజయ, ఎపిఎం శైలజ, సిసిలు, విఒఎలు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న బిటెక్ రవి సతీమణి లతారెడ్డి

పేద మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురం వార్డ్ ఇన్‌ఛార్జి రహమతుల్లా ఆధ్వర్యంలో సుమారు వంద మంది పేద ముస్లిమ్ మహిళలకు శుక్రవారం చీరల్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి, నాయకులు రామనాథరెడ్డి, పులివెందుల సీనియర్ నాయకులు తుగుట్ల సిద్ధారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రాంరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకుల మాబాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రహంతుల్లా మాట్లాడుతూ రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం మహిళా కుటుంబాలకు సంబంధించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరమూ రంజాన్ పర్వదిన సందర్భంగా ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్మామని తెలిపారు. పులివెందుల పట్టణంలోని పారిశుధ్య మహిళా కార్మికులను సన్మాని ంచి వారికి కూడా చీరలు పంపజణీ చేశారు. కార్యక్రమంలో ఇస్కాపురం రఫీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పోలవరంపై నిర్లక్ష్యం తగదు : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

పోలవరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఎప్పుడో పోలవరం పూర్తి అయి ఉండేదని చెప్పారు. బిజెపి ఒక శనిగ్రహంలా వైసిపి, టిడిపిలు పోలవరం ప్రాజెక్టు పాలిట రాహు కేతువులుగా దాపురించాయాని ఎద్దేవ చేశారను. ఎపికి పోలరం ప్రకృతి ప్రసాదించిన వరం అన్నారు. . పవిత్ర గోదావరి నది మీద ధవళేశ్వరం బ్యారేజ్‌కి ఎగువన 42కిలోమీటర్ల దూరంలో పోలవరం మండలం, రామయ్య పేట వద్ద ప్రాజెక్టు నిర్మిస్తున్నారని చెప్పారు. పోలవరం పూర్తి అయితే 7.20 లక్షల కొత్త ఆయకట్టుకు సాగునీరు,10.13లక్షల ఎకరాలకు స్థిరీకరణ, 540 గ్రామాలకు తాగునీరు, విశాఖ ఉక్కు కర్మాగారానికి నీరు, 960 మెగా వాట్ల జల విద్యుత్ ఉత్పత్తి, గోదావరి - కృష్ణా నదుల అనుసంధానం, జల రవాణా ఇలా బహుళ ప్రయోజనాలు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మాటలు తగ్గించి కేంద్ర ప్రభుత్వ నిధులతో పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే ఎత్తు తగ్గించకుండా 150 అడుగుల ఎత్తున ప్రాజెక్టు నిర్మించి వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

జంతువధశాల వేలం ఆదాయం రూ.3.25 లక్షలు

ప్రజాశక్తి - ముద్దనూరు : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మి నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్, జంతువధశాలకు సంబంధించి రుసుం వసూళ్లు చేసుకునేందుకు బహిరంగ వేలం నిర్వహించారు. జంతువధశాలకు సంబంధించి సర్కారు వారి పాట 1.54 లక్షలు కాగా ముద్దనూరుకు చెందిన మంటి లక్ష్మీదేవి రూ. 3.25 లక్షలకు దక్కించుకున్నారు. 2026 మార్చి 31 వరకు రుసుం వసూళ్లు చేసుకునేందుకు హక్కు ఉందని కార్యదర్శి తెలిపారు. బస్టాండుకు సంబంధించి వేలం పాటకు ఎవరు డిపాజిట్ చెల్లించనందున వాయిదా వేసినట్లు చెప్పారు. శనివారం ఉదయం బస్టాండ్‌ప వేలం వేయనున్నట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

15 వరకు కెసి కెనాల్‌కు సాగు నీటిని వదలాలి

- ఎంపిపి టి.లక్షుమయ్య

ప్రజాశక్తి - చాపాడు

జిల్లాలోని కర్నూలు-కడప ప్రధాన ఆయకట్టు కాలువకు ఏప్రిల్ 15 వరకు సాగు నీటిని వదలాలని చాపాడు మండలాధ్యక్షుడు టి.లక్షుమయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో ఎంపిపి లక్షుమయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీ కెనాల్‌కు నీటిని వదలడంలో అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో రైతులు కాలువలు కింద రెండో పంటగా వివిధ రకాల పంటలను సాగు చేసి నీరు లేక నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఈనెల 15 వరకే అధికారికంగా నీటి విడుదల చేశారని చెప్పారు. ప్రస్తుతం కాలువలలో ఆయా ప్రాజెక్టుల్లోని ఊట నీరు మాత్రమేనని వస్తున్నాయని కెసి కెనాల్ ఎఇ గురు మోహన్ రెడ్డి చెప్పడంతో అతనిపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట్లోనే కాలువలకు ఎంతవరకు నీరు వచ్చేది తెలియజేసి ఉంటే అందుకు అనుగుణంగా పంటలు సాగు చేసే వారిని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక చాపాడు మండలంలోనే దాదాపు 2,500 ఎకరాలలో పంటలు సాగులో ఉన్నాయన్నారు. 670 ఎకరాల్లో వరి పంట సాగులో ఉందని, ఆ పంట పూర్తి కావాలంటే మరో 20 రోజులపాటు సాగునీరు అవసరమని రైతులు సూచిస్తున్నారని వారు పేర్కొన్నారు. అలాగే వివిధ రకాల పంటలు కూడా సాగులో ఉన్నాయని అవి పూర్తి కావాలంటే ఏప్రిల్ 15వ తేదీ వరకు సాగునీటిని కొనసాగించాలని సభ్యులు కోరారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకొని రైతులకు అవసరమైన మేరకు నీటిని అందించాలని ఎంపిఇప కోరారు. మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. అందుకు ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ మహమ్మద్ హుస్సేన్ స్పందిస్తూ ఇప్పటికే అన్నవరం, చియ్యపాడు గ్రామాల నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి వివరించామన్నారు. వివిధ రకాల పరికరాల కోసం రూ. 28 లక్షలు నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదన చేసినట్లు ఆయన వివరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి మ్యాగీ మాట్లాడుతూ మండలంలో రబీ కింద సాగైనా వరి, మినుము పంటలు దెబ్బతిన్నాయని, ఈ విషయాన్ని జిల్లా అధికారులకు నివేదికలు సమర్పించామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వీర కిషోర్, ఉపాధి ఎపిఒ జగదీశ్వర్‌రెడ్డి, ఎఒ రామానుజం, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రి, పశువైద్యాధికారి సుదర్శన్ రెడ్డి, వెలుగు ఎపిఎం శ్రీధర్, ఎంపిటిసిలు సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి టి.లక్షుమయ్య

ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

వల్లూరు : ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- ఖాజీపేట

ప్రభుత్వ ఉద్యోగులు మీద దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి, ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. వీరపనాయుని పల్లె పంచాయతీ కార్యదర్శి నాగభూషణంరెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద పంచాయతీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగస్తులకు అండగా నిలవాలని, ఇటువంటి దాడులను ప్రభుత్వం ఉపేక్షించవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరంఎంపిడిఒ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. **వల్లూరు :** వేంపల్లిలో గురువారం రాత్రి వీరపునాయునిపల్లి పంచాయతీ కార్యదర్శి ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడానికి ఖండిస్తూ వల్లూరులో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీతో నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఒకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కరిముల్లా, వైస్ ప్రెసిడెంట్ ఓబులేసు, ట్రెజరర్ శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీ సునీత, పంచాయతీ కార్యదర్శులు తప్పెట సుజాత పాల్గొన్నారు.

రసాభాసగా కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

- ఎండియు ద్వారా రేషన్ పంపిణీ చేయాలి
- వీధిలైట్లను మరమ్మతులు చేపట్టాలి
- వేసవిలో తాగునీటి ఇబ్బందులు తొలగించాలి
- సమావేశంలో కౌన్సిలర్ల డిమాండ్

సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

మాట్లాడుతున్న చైర్మన్

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పులివెందుల పురపాలక సభాభవనంలో శుక్రారం నిర్వహించిన కౌన్సిలింగ్ సమావేశం రసాభాసగా సాగింది. సమావేశానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా ఆటో ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా రేషన్ డీలర్లు వారి ఇంటి సమీపంలో ఉన్న రూముల్లోనే స్టాక్‌ను తెప్పించుకొని అక్కడి నుంచి పంపిణీ చేయడం ఏంటని కౌన్సిలర్లు డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డిని ప్రశ్నించారు. పులివెందుల మున్సిపాలిటీలో చాలా చోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వాటిని మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. రేషన్ బియ్యం ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేయడం లేదని, డీలర్లు వారి సొంత రూములలో స్టాక్ ఉంచుకుని ఇస్తున్నారని, దీని వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని వాపోయారు. అది కూడా రెండు రోజులు పంపిణీ చేసి స్టాక్ అయిపోయిందని చెబుతున్నారని కౌన్సిలర్లు సభలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎండియు ఆపరేటర్లకు డబ్బులు పడుతున్నాయని పేర్కొన్నారు. స్పందించిన చైర్మన్ వరప్రసాద్ ఆర్‌డిఒకు చరవాణి ద్వారా మాట్లాడారు. ఏప్రిల్ నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం పంపిణీ చేయాలని, లేకపోప నిరసన తెలియజేస్తామని పేర్కొన్నారు. సంబంధించి శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ సమాధానమించారు. అనంతరం పలు అంశాల అభివృద్ధి పనులు సంబంధించి వివరించారు. వేసవిలో మంచినీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. వివిధ అభివృద్ధి పనులపై కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు ఆమోదించారు.

ఉపాధి సిబ్బందికి కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ

ఆరోగ్య సంరక్షణ కిట్లు అందజేత

ప్రజాశక్తి - చాపాడు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు జరిగే చోట కూలీల ఆరోగ్య సంరక్షణకు ఉపయోగపడే కిట్లను ఎంపిడిఒ వీర కిషోర్ పంపిణీ చేశారు.ఒఆర్ ఎస్ ప్యాకెట్లు, టింక్చర్, దూది, బ్యాండేజ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామస్థాయి సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచుకొని కూలీలకు వడదెబ్బ, గాయాలు అయినప్పుడు ప్రాథమిక చికిత్స కోసం ఉపయోగించాలని తెలిపారు. ఉపాధి కూలీలు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ జగదీష్‌రెడ్డి, ఇసి రాజా, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-ఖాజీపేట

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ మంత్రి డి.ఎల్ .రవీంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సాహిత్య డిగ్రీ కళాశాల 13వ వార్షికోత్సవ కార్యక్రమం యాజమాన్య ప్రతినిధులు సంజీవరెడ్డి, సాయిరాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని, డిగ్రీ స్థాయిలోనే ఉన్నత లక్ష్యం వైపు దృష్టి సారించాలన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు సంజీవరెడ్డి, సాయిరాం రెడ్డి మాట్లాడుతూ కళాశాల స్థాపించినప్పటి నుంచి ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, ఆదర్శవంతమైన విద్యాబోధన సాగిస్తూ అగ్రగామి విద్యాసంస్థగా నిలిచిందని పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థ అయిన సాహిత్య డిగ్రీ న్యాక్ బి ప్లస్ గ్రేడ్ అర్హత సాధించిందని, త్వరలో అటానమస్ హోదా దక్కనుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎస్ఒ మౌనిక ఒక ప్రటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అలాగే 7, 8, 9 ,10, ఇంటర్ ద్వితీయ సంవత్సరాల్లో ఉన్న ఖాళీల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేద విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముస్లిములకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - ముద్దనూరు : రంజాన్ మాసం పురస్కరించుకుని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండలం లోని పలు మసీదుల్లో ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతా శివరామిరెడ్డి, టౌన్ ఇన్‌ఛార్జి రంగారెడ్డి, నాయకులు అబ్దుల్ సత్తార్, జగదీష్, బాబా అమీర్, సాయి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE KADAPA

I.P. No. 69 of 2024

Chappidi Venkata Kishore Reddy son of C.Venkata Reddy residing at D.No. 1/797-2-B, Dwaraka Nagar, Yerramukkapalli post, Kadapa City, Kadapa District.

...Petitioner/Debtor

Vs

1. P. Madhuri Devi Wife of P. Badhri, residing at Door No. 1/800, Dwaraka Nagar, Shanthi Sagar Hotel beside lane, Kadapa 516 004.
2. Raj Kumar aged 40 years, residing at Door No. 101-142, Bhakarapeta, near Railway Gate, Bugga Vanka Dam road, Yerramukkapalli post, Kadapa City.
3. Tappeta Rajeswari wife of Tappeta Subbarayudu, residing at D.No.1/955, Yerramukkapalli, Kadapa City.
4. Chilla Prasad son of Chilla Chinnaiah, residing at Door No. C-04-709-002, Yerramukkapalli, Kadapa City, Kadapa District.
5. Tirumala Sivanna, aged 45 years, residing at D.No. 4/48, Somavandlapalli village, Utukuru post, Kadapa City.
6. Gundlapalle Reddaiah residing at Door No. 3/34-A, Madham Vandla Palle, H/o Sambepalli village, and Mandal, Annamayya District.
7. Chinthakunta Venkata Rami Reddy residing at D.No. 15/11, Middekadapalli, Ramapuram, Bandlapalli, Ramapuram Mandal, Annamayya District.
8. Sirigireddy Malikarjuna Reddy son of Sirigireddy Yella Reddy, residing at D.No. 3/55, M. Kothapalli, Rampathadu, Pendlimarri Mandal, Eguvpalli, Pendlimarri Mandal, Kadapa District.
9. B. Viswanatha Reddy residing at Door No. 46/85, Bose Nagar, Rayachoty town. and Mandal, Annamayya District.
10. Lingala Ramanjaneyulu Reddy Door No. 36/255, Chinna Chowk, Opp to Manasa Kalyana Mandapam Street, Kadapa 516 002.
11. Matli Venkata Ramana Chari residing at D.No. 59/147, Kamsala Street, Rayachoty town and Mandal, Annamayya District.
12. S. Sowjanya wife of Sridhara Reddy, residing at D.No. 1/1234-4, near Kailasagiri Towers, Yerramukkapalli, Kadapa City.
13. Chamarthy Raju Vijaya Phaneendar residing at Door No. 21143/11A, Bhadrakkali Apartment, Nayeem Hanumakonda,, Warangal, Telangana State.
14. Lebaka Manohar Reddy son of Lebaka Lakshmi Reddy, residing at Door No. 98/170, Polugaripalli, Mamillapalli post, Kadapa Corporation.
15. Yaramasu Viswanath residing Door No. 28-759-A8-1, Nalanda College, N.G.O.Colony, Road, Nandyal town and District.
16. Maligireddy Veena wife of M. Rajasekhar Reddy, residing at D.No. 15-19-271, Khannalpuram Haveli, UPH Colony, inside RamalayamArch, Khammam 507002.
17. Gandluru Nagaraju residing at Door No. 55, Repalli village Tadipathri Mandal, Ananthapur District.
18. Yaradoddi Haritha Daughter of Yeradoddi Adinaryana Reddy, residing at D.No. 44/35-3-2-1, Prakrutrhi Nagar, Kadapa-3.
19. Yaradoddi Adinarayana Reddy, residing at D.No. 44/35-3-2-1, Prakruthi Nagar, Kadapa-3.
20. Nunna Guru Prasad Father's name not known, residing at Door No. 746, Indira Nagar, Mamillapalli post, Kadapa City, Kadapa District.
21. Tapeta Prasad son of Tappeta Prabhakar, residing at Door No. 67-97-1054, Indira Nagar, Mamillapalli post, Kadapa City, Kadapa District
22. Mannem Siva aged 38 years, residing at Opp to Bandla Sreenu House, Baba Nagar, Kadapa City 516 004.
23. Kothapalli Venugopal Reddy son of Kottapalli Eswaramma, residing at Door No. 1/1255, near CP Brown Library, Yerramukkapalli, Kadapa City, Kadapa District.
24. Gagguturu Khasimpeer aged 45 years, residing at Door No. 3-365-7, Tilak Nagar, Akkayapalli, Ravindra Nagar post, Kadapa City.
25. Venkatesh C/o Mannem Siva OPP Bandla Sreenu House, Baba Nagar, Kadapa City, Kadapa District.
26. Madireddy Sujatha, residing at Flat No. 202, 8th Block, Vaddepalli Enclave Apartments, near Saibaba Temple, Kukatpally, Hyderabad, Telangana State 50072.
27. Bathala Srinivas father's name not known, Employee, Harti Culture Department, Collector Office, Kadapa City.
28. Mopuri Narayana Employee, Harti culture Department, Collector Office, Kadapa City.
29. Ankanna son of Chinnakka, residing at D.No. 1/915, near Gangamma Temple, Yerramukkapalli, Kadapa City.
30. Utti Sunil Kumar, residing at Door No. 4/70-A, Nabikota, Akkayapalli, Kadapa City.
31. Kayalakuntla Bhulakshmi residing at NTR Nagar, Near Govt. Arts College, Kadapa City.
32. Godhala Srikanth Reddy residing at Kangah SOL (P) Ltd., a4th, 5th Floor, 2nd Building Maximus Towers Mind Space Raheja IT Park, Hyderabad.
33. Dwaraka Rahul Kumar residing at Plot No. 8 A2, Square Building, 2nd floor, OPP to Nanotel Hotel Ayyappa Society Madhapur, Hyderabad Telangana State 500035.
34. Dwaraka Dinakar Rao residing at Plot No. 8 A2, Square Building, 2nd floor, OPP to Nanotel Hotel Ayyappa Society Madhapur, Hyderabad Telangana State 500035.
35. Kummaivala Madhusudan Yadav residing at Baba Nagar, Kadapa City, Kadapa District.
36. P. Harshavardhan son of P. Narasimhulu residing at D.No. 1/905, Yerramukka palli, near Gangamma Temple, Kadapa City.
37. Pogadathoti Ranjith Kumar residing at Baba Nagar, Kadapa City.
38. Avula Prakash, aged 37 years, residing at Baba Nagar, Kadapa City.
39. Linganna residing at Baba Nagar, Kadapa City, Kadapa District.
40. Pedinayuni Eswar, C/o Chicken Centre, Tilak Nagar, Akkayapalli, Ravindra Nagar, Kadapa City.
41. Basetty Vijaya Lakshmi wife of B.Thirupalaiah, residing at D.No. 1/876, Yerramukkapalli, Kadapa City.
42. Ramayanapu Lalitha wife of Ramayanapu Venkata Ramana residing at D.No. 1/876, Yerramukkapalli, Kadapa City.
43. Dakkineni V.V. Sambasiva Rao residing at Yerramukkapalli, Kadapa City, Kadapa District.
44. Gavulla Amaravathi residing at Taraka Rama Rao Street, near S.V.Degree College, Balaji Nagar, Kadapa City.
45. Ganthula Devi wife of Ganthula Ramudu, C/o Saini Enterprises, Paper Palates & Cups Ofice Line, Subramanya Swami Nagar, Viswanathapuram, Kadapa City.
46. Korapala Nagendra residing at D.No. 52/216, Nabikota Street, Akkayapalli, Ravidra Nagar, Kadapa City.

...Respondents/Creditors

GENERAL PUBLIC NOTICE

The above named petitioner/Debtor filed the above I.P. to declare him as an Insolvent and to discharge him from A schedule liabilities. If any person having objections, appear on 10-04-2025 before the above named Hon'ble Court at about 10.30 A.M. either in person or through their authorized counsel, failing which the matter will be decided as Exparty.

//By Order of the Court//

B. OBULESU, B.A., B.L.
Advocate for the petitioner,
Balaji Nagar, Kadapa. Mobile No. 83097 69833.

మంత్రికి సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్సీ

ఉద్యాన పంట రైతులను ఆదుకోండి

- వ్యవసాయ శాఖ మంత్రికి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి వినతి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఈనెల 22న రాత్రి గాలివానకు ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయతో పాటు తమలపాకు పంటలు చేతికి వచ్చే సమయంలో నష్టం జరిగిందని, ఆ రైతులను ఆదుకోవాలని వ్యవసాయ , మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మంత్రి అచ్చెనాయుడుకు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వినతి పత్రం అందించారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన్ను కలిసి పులివెందుల నియోజకవర్గంలో నష్టపోయిన రైతులు వివరాలను తెలియజేసి న్యాయం చేయాలని కోరారు.

కారణజన్ముడు పుట్టపర్తి నారాయణాచార్యులు

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

శివతాండవం వంటి మహాకావ్య సృష్టి కోసమే జన్మించిన కారణజన్ముడని మహాకవి పుట్టపర్తి నారాయణాచార్యుల అని పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం పేర్కొన్నారు. స్థానిక స్థానిక అగస్తేశ్వర ఆలయంలో శుక్రవారం పుట్టపర్తి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి బాల్యంలోనే భారత భాగవతాల గ్రంథాలను అవపాసన పట్టి చందస్సు సైతం తెలియని చిన్న వయసులో 12వ యేటనే పెనుగొండ కావ్యం రాసారని చెప్పారు. తన జీవిత కాలంలో 150 గ్రంథాలు రాసిన అపర మేధావి పుట్టపర్తి అని పేర్కొన్నారు. 14 భాషల్లో పాండిత్యం కలిగిన గొప్ప మహనీయులని ఆయన కొనియాడారు. శివతాండవం ఇతరులు ఎవరు రాయటానికి వీలుకాని అనితర సాధ్యమైన కావ్యమని, సంగీత సాహిత్య నృత్యం కూడిన కావ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేద పాఠశాల విద్యార్థులు ,అధ్యాపకుడు వెంకటేశ్వర శర్మ, మహేష్, ఉదయ్ పీఠం సహాయ కార్యదర్శి కొత్తపల్లి శీను, కాశీ వరకు వెంకటసుబ్బయ్య పళ్ళ రామారావు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

ముస్లిముల హక్కులను కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ముస్లిములు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆంధ్రప్రదేశ్ ,బీహార్ లాంటి రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎంపీల ద్వారా పార్లమెంటులో ఈ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించాలని కోరారు. ముస్లిముల తరఫున ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తరఫున డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ కడప జిల్లా అధ్యక్షులు హుస్సేన్ అహ్మద్ ,సభ్యులు రహమతుల్లా ,అల్లా బకాష్ వాజిద్ ,జాఫర్, రసూల్ ,ఇంతియాజ్, షరీఫ్ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ముస్లిములు

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE KADAPA

I.P. No. 07 of 2025

Mekala Muneaiah son of Mekala Naga Muneaiah residing at Door No. 2/5-A, Mangalavandla palli, H/o Kadapayapalli, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.

...Petitioner/Debtor

Vs

1. Gandi Obaiah Son of G. Venkataramana residing at Chakalonipalli village, Valluru Mandal, Kadapa District.
2. Gorla Obaiah alias Bithalodu son of Ramaiah residing at Chakalonipalli village, Valluru Post and Mandal, Kadapa District.
3. Nallamekala Narayanamma wife of N. Lakshumaiah, residing at Chakalonipalli village, Valluru Mandal, Kadapa District.
4. Mekala Bala Muneaiah son of Mekala Subbanna, residing at Mangalondla palli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
5. R. Lakshmi Narayana son of Changalrayudu residing at N.G.O.Colony, Up stair, OPP to Venkateswara Swamy Temple, Shankarapuram, Kadapa City.
6. Gorla Munemma wife of G. Bala Obaiah, residing at Chakalonipalli village, Valluru Mandal, Kadapa District.
7. Tanga Gangulaiah son of T. Gangaiah, residing at Mangalavandlapalli village Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
8. Bandi Venkatamma wife of B. Yellaiah, residing at Sivala palli village, Chennur Mandal, Kadapa District.
9. Jada Atchamma wife of J. Kondaiah, residing at Kadapayaplalli Harizanawada, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
10. Andluri Rama Mohan Reddy Rama Mohan Reddy son of A. Subba Reddy, residing at Mangalavaripalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
11. Batrothu Venkataramana son of B. Venkatesu residing at Kadapayapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
12. Mekala Gangamma wife of M. Ramanaiah, residing at Mangalavandlapalli village, Lingampalli Post, Siddavatam Mandal, Kadapa District.
13. Anemela Sreenivasulu son of A. veeraiah, residing at Kadapayapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
14. Pokuri Venkateswarlu son of Pokuri Nadipi Subbanna, residing at Kadapaya palli village, Lingampalli Post, Siddavatam Mandal, Kadapa District.
15. Pokuru Venkata Subbaiah son of Pokuri Subbaiah @ Roddayana residing at Kadapayapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
16. Nimmakayala Muni Reddy son of Nimmakayala Thirupala Reddy, residing at Mangalavandla palli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
17. Andluru Muni Reddy son of A. Pulla Reddy, residing at Mangalavandlapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
18. Somu Subbaiah son of S. Subbanna, residing at Mangalavandlapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
19. Somu Venkata Subbaiah son of Subbanna, residing at Mangalavandlapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
20. Nimmakayala Ganga Bhavani wife of N. Ramana Reddy, residing at Mangalavandlapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.
21. Pkuru Chinna Venkata Subbaiah alias Budhimanthudu son of P. Venkata Subbaiah,residing at Kadapayapalli village, Lingampalli post, Siddavatam Mandal, Kadapa District.

...Respondents/Creditors

GENERAL PUBLIC NOTICE

The above named petitioner/Debtor filed the above I.P. to declare him as an Insolvent and to discharge him from A schedule liabilities. If any person having objections, appear on 09-04-2025 before the above named Hon'ble Court at about 10.30 A.M. either in person or through their authorized counsel, failing which the matter will be decided as Exparty.

//By Order of the Court//

G. SIVASANKAR REDDY,
Advocate,
KADAPA. Mobile No. 94412 22299